



# కరపత్రం

SINCE 2014

సోమవారం జూన్ 30 2025 | సంపుటి :0 | సంచిక :255 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# జాతీయ పసుపు బోర్డు

## కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా



నిజామాబాద్: నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పసుపు పంటకు నిజామాబాద్ రాజధానిలాంటిదని చెప్పారు.

"నా చేతుల మీదుగా పసుపుబోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణకు పసుపు బోర్డు కోసం భాజపా ఎంపీలు ఎంతో పోరాడారు. దీంతో తెలంగాణకు పసుపుబోర్డు ఇవ్వడమే కాదు.. దానికి ఛైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించాం. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. పసుపు ఒక దివ్య ఔషధం. యాంటీ వైరల్, యాటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుంది. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ విలువైన పసుపును మనం ఎగుమతి చేయాలి. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ కల్పిస్తాం. ఇక్కడి పసుపు పంటకి జియో ట్యాగింగ్ చేస్తున్నాం. భారత్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు మేలు చేయాలని కృషి చేస్తున్నాం"అని కేంద్రమంత్రి అమిత్‌షా తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క.. ఎంపీలు అర్వింద్, కె.లక్ష్మణ్, పసుపు బోర్డు ఛైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **మోడీ నెరవేర్చిన కల:** నలభై ఏళ్లుగా పసుపు రైతులు చూస్తున్న కలను ప్రధాని మోదీ నెరవేర్చారని అమిత్ షా అన్నారు.
- **రైతుల సంక్షేమానికి కట్టుబడి:** తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.
- **నిజామాబాద్ - పసుపు రాజధాని:** పసుపు పంటకు నిజామాబాద్ రాజధాని లాంటిదని పేర్కొన్నారు.
- **బీజేపీ కృషి:** తెలంగాణకు పసుపు బోర్డు కోసం బీజేపీ ఎంపీలు ఎంతో పోరాడారని, తెలంగాణ వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు.
- **పసుపు ఔషధ గుణాలు:** పసుపు ఒక దివ్య ఔషధమని, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుందని వివరించారు.



## నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

నిజామాబాద్: నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం.

2 లో

## రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం



2 లో

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు



2 లో

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా



హైదరాబాద్: మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారథినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారథినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. 2లో..

## విపక్ష నేతలు సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారు:



హైదరాబాద్: ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్ విపక్ష నేతలపై మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష బాధ్యతలు వదిలి సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. భారాస పార్టీ గత పదేళ్లు నిరంకుశత్వంగా పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాసిందన్నారు.

## కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్



హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ దిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చి చెప్పిన మీరు.. 2లో..

## ఆషాఢం పూజలు

## చల్లంగా చూడమ్మా..!

### గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ




ఆషాఢమాసం మొదలైంది. ఆడపిల్లల హడావిడి అంతా ఇంతాకాదు.. పల్లెల్లో గ్రామ దేవతలకు మొక్కులు సమర్పించుకుంటున్నారు. చల్లంగా చూడమమ్మ తల్లి అంటూ అమ్మవారిని బోనం సమర్పిస్తూ పూజలు చేస్తున్నారు.
పల్లెల్లో గోరింటాకు చిగురిస్తోంది.. పట్టణాల్లో మార్కెట్లో అమ్ముతున్నారు. ఆషాఢంలో గోరింటాకుకు బాగా గిరాకీ ఉంటుంది. కొత్తగా పెళ్లైన ఆడపిల్లలు ఎప్పుడెప్పుడు ఆషాఢం వస్తుందా.. పుట్టింటికి వెళ్లి.. అమ్మ.. నాన్న.. తమ్ముడు.. చెల్లిలతో సరదాగా గడుపుదామా అనుకుంటారు. అలాంటి ఆషాఢం ఈ నెల 26 వ తేదీ నుంచి మొదలైంది. ఇదంతా ఓ లెక్కయితే... హైదరాబాద్? లో బోనాల శోభ సంతరించుకుంది. ఆషాఢమాసం వచ్చేసింది.. అడపా దడపా... తొలకరి జల్లులతో.. పచ్చని కోకను సింగారించుకున్న ప్రకృతి ఆషాఢమాసానికి స్వాగతం పలికింది. 2లో..

# ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**కరపత్రం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 29**
భద్రాచలం కూ నవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్ – వికాసా తరంగణి భద్రాచలం, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లైన్స్ క్లబ్ జటాయువు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యు ఎస్ ఎ వారి సహకారంతో ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్, పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి బృందంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచితంగా వైద్య సేవలు అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన ఎన్ఎంసి బీసీ నాయకులు



**కరపత్రం ప్రతినిధి**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బి.సి సంఘం అధ్యక్షులు లింగాల గంగదార్ , తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కుంచెపు రమా అధ్వరంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని, తెలంగాణ బిసి పోలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బిసీ ల కోసం చేపడుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని వారు అన్నారు .తీన్మార్ మల్లన్న బీసీ ల అభ్యున్నతికి తను నిరంతరం పాటుపడుతూ బీసీ కులాల అందరిని ఒక తాటి పైకి తేవడానికి తను నిరంతరం పోరాడారని తెలిపారు . రాబోవు సర్పంచ్ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో బీసీల సత్తా చాటాలన్నారు . ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ లో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్న గంగదార్ ని మరియు వారి టిం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్తలు వట్టె జానయ్య యాదవ్ , బందారపు నర్సయ్య గౌడ్ , ఎలబోయన ఓదేలు యాదవ్ , బిసి సంఘం నాయకులు , సింగారం రవీందర్ , బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ , బోడ్డుపల్లి చంద్రశేఖర్ , నిజాంపేట బిసి సంఘం నాయకులు తడకంటి సాయి రాజ్ , ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్ ,ఈ కుర్మయ్య ,ఎంబరి రాజయ్య యాదవ్ , కుంచాల పుల్లయ్య , గుండు దుర్గాప్రసాద్ , జి కిషన్ , గంజి బాలాజీ , శ్రీమతి గార్లె రాధిక , పోన్నపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గబ్బర్ సింగ్ నటుడు మృతి...

**నర్సాపూర్/ కరపత్రం ప్రతినిధి**
అనారోగ్యంతో గబ్బర్సింగ్ సినిమాలో విలన్ గా నటించిన నటుడు మృతి చెందాడు నర్సాపూర్ పురపాలక సంఘం లోని హన్మంతాపూర్ గ్రామానికి చెందిన నిరుడి వీరేశం (40) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు కాగా వీరేష్ కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరం లో నివాసముంటూ పలు సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేసే వాడు ముఖ్యంగా ఆయన గబ్బర్సింగ్ సినిమాలో విలన్ గుంపులో ఒకరిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు.రెబల్,అరవింద సమేత,తడాఖా ,చెన్నై ఎక్స్ప్రెస్ వంటి పలు సినిమాల్లో విలన్ గా వేషాలు వేశాడు.అలాగే కొన్ని సీరియల్స్ లో కూడా నటించి మంచి పేరు సంపాదించాడు.గత కొంత కాలంగా వీరెష్ అనారోగ్యానికి గురై పేరాలసిస్ వ్యాధితో బాధపడుతు స్వగ్రామమైన హన్మంతా పూర్ గ్రామంలోనే అంటున్నారు.అనారోగ్యం తో ఆదివారం నాడు కన్ను ముషాడు. వీరష్ కు భార్య శిరీష ఉన్నారు . వేరేష్ మృతి తో హన్మంతపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కంకణాల మౌనిక కి...

## డాక్టరేట్ అవార్డు ప్రదానం..



**హైదరబాదు, కరపత్రం ప్రతినిధి జూన్ 29:**
సూరవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ ఆడిటోరియంలో కంకణాల మౌనిక కు డాక్టరేట్ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు.సమాజంలో ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రజలకు నిత్యం సేవ చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ,తన ద్వారా సమాజానికి నీతి నిజాయితీగా ప్రజా సేవ చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కంకణాల మౌనిక ని గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది.నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ...ప్రజాసేవకే అంకితమైన కంకణాల మౌనిక ని గుర్తించి డాక్టరేట్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె స్ఫూర్తి సర్వీస్ సొసైటీ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు...ఈ అవార్డుకి సహకరించిన చిట్యాల దయాకర్ ఎన్జీఓ సామాజిక వేత్త తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్దేవి లక్ష్మీ నర్సయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
కేంద్రమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా అని అమిత్‌షాను ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు.
“దిల్లీలో కాంగ్రెస్‌తో భాజపా కుస్తీ.. తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్లుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న భారాసను ఒంటరిగా ఎదుర్కోలేక.. రేవంత్‌ను భాజపా పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా? గతంలో ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఏకంగా రాహుల్-రేవంత్ కలిసి ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కానీ, దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు.
ప్రధానిగా మోదీ, కేంద్రమంత్రిగా మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ దిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్రం అడ్డుకట్ట వేయలేదా? దేశంలో నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. 8 మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా భాజపా చేస్తున్న అన్యాయన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు.
ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి? సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా? పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా.. నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తి పలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న భాజపా తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు”అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి
జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారధి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లంగా చూడమ్మా..!

## గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ

మొదటిపేజీ తరువాయి




విశ్వావసునామ సంవత్సరం ( 2025) జూన్? 26 నుంచి నెల రోజుల పాటు ఆషాఢమాసం కొనసాగుతోంది.
తెలంగాణవ్యాప్తంగా బోనాల పండుగను మస్తు సంబురంగ చేసుకుంటున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో శ్రావణం దాకా సంబురాలు జరుపుకుంటారు. కొత్త కోడలు ఆషాఢంలో అత్తగారింట్లో ఉండకుండా పుట్టింటికి వెళతారు. ఆడవాళ్లు అరచేతిలో గోరింటాకు పెట్టుకుని చూసుకుని మురిసిపోతారు. ఆషాఢం జులై నెల 24 తో ముగుస్తది. ఈ మాసంలో కొన్ని ప్రత్యేక పండుగలు జరుపుకుంటారు. హైదరాబాద్‌లో ఈ రోజు ( జూన్? 29) గోల్కొండ బోనాలు ప్రారంభమైనాయి. . హరిబౌలిలోని అక్కన్న, మాదన్నల ఆలయంలో బోనాలు సమర్పిస్తారు.గ్రామాల్లోని ఇళ్లన్నీ బంధువుల రాకతో, ఇంటి పరిసరాలన్నీ పచ్చని మామిడి తోరణాలతో కళకళలాడుతాయి. గ్రామ దేవతలకు పూజలు జరుగుతాయి. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని అందరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్తగా పెండ్లైన జంటలను ఆషాఢ మాసంలో ఒకచోట ఉండనియ్యరు. ఆషాఢమాసం పోయి శ్రావణమాసం వచ్చాక బిడ్డకు సారె పెట్టి సాగనంపడం సంప్రదాయంగా కొనసాగుతున్న ఆచారం..

# నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

మొదటిపేజీ తరువాయి
నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు.
తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం..
తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు” అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

# రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం

మొదటిపేజీ తరువాయి
నిజామాబాద్: నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు.
“పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు గల్లీ నుంచి దిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను దిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతో నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తినే నియమించారు. రైతును రాజు చేయాలనేది గత నినాదం. రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. అండగా ఉండాలి. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి” అని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హోంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతున్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు.
“భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధత్య మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు?కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హమీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా”అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ట్రకోమా రహిత దేశంగా భారత్: మోదీ

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. మోదీ 123వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ నేడు ప్రసారమైంది. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను అభినందించారు. జూన్ 21న జరిగిన యోగాడే కార్యక్రమాల్లో దేశ, ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది పాల్గొన్నారన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేట మరింత విస్తరిస్తోందన్నారు. చాలా మంది ప్రజలు యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.
దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు.. న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని మోదీ తెలిపారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ, భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో.. ఎమర్జెన్సీ



తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ వంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలన్నారు.
ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. దేశంలోని చిన్నారులకు వీరు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాని సూచించారు.
మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని అభినందించారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దీని ప్రత్యేకతన్నారు. ఇక తెలంగాణ భద్రాచలంలోని ఆదివాసి మహిళలు ‘భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్’ పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో బౌద్ధక్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. అందరూ తమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జువ్వాడి



ప్రహరి గోడ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కృష్ణారావు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా మంజూరైన అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు.ఆలయ పనులు జరుగుతుండగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు స్థానిక నాయకులతో కలిసి నిర్మాణ పనులను సందర్శించారు.అనంతరం ఉరవ చెరువు ప్రాంతంలో అవసరమున్న పైపులైను అవసరాలను ఉన్నతాధికారితో మాట్లాడి సమస్యపరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈకార్యక్రమంలో యామాపుర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,నాయకులు నాంపల్లి వెంకటాద్రి,పెంట లింబద్రి, దేశేట్టి రాజరెడ్డి, బుర్రి ముత్యం,తలరి అనంద్,సంగిని మారుతి,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దుదిగాం గంగాధర్,తరి రామనుజం, పుప్పాల నాగేష్,గడ్డం శంకర్ రెడ్డి, బుస రాజేశ్వర్ ,అందుగుల నాగేష్ ,బండీ రాజేష్,నల్ల రామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో మళ్ళీ కత్తి పోట్లు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**

కోరుట్ల లో మళ్ళీ తలెత్తిన హింసా ధోరణి.పట్టణంలోని రవీంద్ర రోడ్ లో ఒక వ్యక్తి పై హత్యా యత్నం జరిగింది.నిన్న ఆదివారం సత్యనారాయణ అనే వ్యక్తిని గంగ నరసయ్య కత్తితో పొడిచాడు. పాత కక్షలు కారణమని తెలుస్తున్నది.కోరుట్ల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.బాధితుడిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.కోరుట్ల ఎస్సై ఘటన స్థలాన్ని చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఎస్సై తన బృందం తో విషయాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంగనాల మాటు కాలువ చెక్కల గండి పరిశీలన

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**



గత నెలలో గంగ నాలా గురించి కరపత్రం లో సవివర వార్త ప్రచురించడం జరిగింది.ఆయకట్టు రైతుల, ప్రజల కోరిక మేరకు ఈ పురాతన మినీ ప్రాజెక్ట్ పనుల మరమ్మత్తు కొరకు ప్రభుత్వ అధికారులు అంచనాలు సిద్ధం చేసారు.ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదీ తీరంపై ఉన్న గంగనాలా ఆయకట్టు మాటు కాలువ చెక్కల గండిని గ్రామ అభివృద్ధి కమిటీ, రైతులు, స్థానిక నాయకులతో కలిసి అదివారం జువ్వాడి కృష్ణా రావు పరిశీలించారు. చెక్కల గండి పూర్తి స్థాయిలో ధ్వంసం అయిన విషయాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఇటీవల ఇరిగేషన్ అదికారులు పనులు అంచనా వేయగా రూ. 19 లక్షలతో మరమ్మతులు చేయనున్నట్లు కృష్ణా రావు తెలిపారు.ఈ మరమ్మత్తు పనులకు కావలసిన నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# కొరుట్లలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**



పెద్దాపూర్ లోని ఇస్కాన్ టెంపుల్ కోరుట్లలో జగన్నాథ రథం యాత్ర ఘనంగా నిర్వహించారు.శ్రీమాన్ నరహరి ప్రభు జీ నేతృత్వంలో ఆదివారం కోరుట్ల పట్టణంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన రథయాత్ర పట్టణంలోని పురవీధుల గుండా తిరిగి మళ్లీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ముందుకు చేరుకుంది. ఇక్కడ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు మహా ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్
- ఇందిరమ్మ ఇల్లు రాజకీయ లబ్ధి కోసం కాకుండా అర్హులకు కేటాయించాలి
- సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను




**తిరుమలాయపాలెం జూన్ 29 కరపత్రం ప్రతినిధి**

జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ ) జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షుడు జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, పెరుగుతున్న అధిక ధరలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుంది అని ఈ సమ్మె జయప్రదానికి కార్యకర్తలు శక్తివంతం లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు కార్మికురాలు ఈ సమ్మె జయప్రదంలో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని అని అన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఆందోళన నిర్వహించి నిజమైన అర్హులకు ఇల్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని ఆయన అన్నారు.

ఈ మండల కమిటీ సమావేశంలో వేగినాటి మంగతాయారు, వర్షపొంగు వీరన్న, గురువులు, కోడి లింగయ్య, యశోద, లింగస్వామి, కొమ్ము నాగేశ్వరరావు, సైదులు, రాజశేఖర్, బాబు, ప్రసాద్, గాదె వరుణ్, ఉమేష్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధూమ్ర వారాహిని పూజించడం వల్ల శత్రుబాధలు తొలిగి పోతాయ్

**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 29**

ధూమ్రా వారాహి దేవిని పూజించడం వలన శత్రు బాధలు తొలిగి పోతాయని శ్రీ సంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం లో ఆషాడ మాసంలో విశేషమైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు 4 వ రోజు దుమ్రా వారాహి దేవి గా పూజలు అందుకున్నది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు. ధూమ్ర వారాహి దేవి మహా విద్యా వారాహి యొక్క కమండల రూపంగా పరిగణించబడుతుందని తెలిపారు. ధూమ్ర వారాహిని సాధారణంగా శత్రువులను నాశనం చేయడానికి, అలాగే కష్టాలను ప్రతికూలతలను తొలగించడానికి



పూజిస్తారని అన్నారు. ఆమెను పూజించడం వల్ల దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని నమ్ముతారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు.భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి దర్శించుకొని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అద్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు గజ్జి నవీన్,బ్రాహ్మ0డ్లపల్లి పల్లి శివపార్వతి,చిట్టిమల్లి సంతోషి భవాని, సారగుండ్ల సరిత,మనసాని అరుణ,పోలా విజేత, తెడ్ల ఉమామహేశ్వరి, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి,బాణాల ధనలక్ష్మి, గరినే స్వాతి,సంతోష్ కుమార్,అంజన్ సాయి, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు..

## నేడు అక్షరాభ్యాసము

శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆషాఢ మాసం శుద్ధ పంచమి నీ పురస్కరించుకొని (సోమవారం) అమ్మవారి సన్నిధిలో ఉదయం 9 గంటలకు చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహిస్తున్నట్లు దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు.

# జులై 8న పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

- వంగూరు వెంకటేష్ , పి డి ఎస్ సి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి

**ఖమ్మం, కరపత్రం ప్రతినిధి జూన్ 29:**

విద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ మరియు విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్ అన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ అధ్యక్షతన సిపిఎంఎల్ మాస్ లైన్ రామ్ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ. రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా ?కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిర్లక్ష్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.దప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 % ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్తోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి యూనివర్సిటీ సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా



ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఇంకా జిల్లాలో JNTU సబ్ క్యాంపస్, మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్న జిల్లా మంత్రులు స్పందించి క పోవడం పై అసెంబ్లీ సాక్షి గా గలామెత్తి ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నించలన్నారు. శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 8నా ఖమ్మం జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు ,విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, పృథ్వి, సందీప్, ప్రసాద్,అశోక్ స్టాలిన్, నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి....

**పాలేరు,కరపత్రం ప్రతినిధి జూన్ 29:**

ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయి.కాగా ఈ రోజు జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మణిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి చేతుల మీదుగా



అందజేశారు.ఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుతాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గతః పది రోజులుగా పి ఎస్ ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,కొంపల్లి.మహేష్,మద్ది.కిషోర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గార్ల.శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ.మహేష్,నవీన్,సతీష్ తదితర పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ ప్రజాపాలనలో రేషన్ కార్డుల అందజేత.
- పది ఏళ్లలో పేదలకు అందని ఆహారభద్రత కార్డులు
- 9 రోజుల్లో 9000 వేల కోట్ల రైతు భరోసా ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయం.
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..





**కరపత్రం (ప్రతినిధి పోత్కపల్లి)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఓదెల మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన 235 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 27 మంది లబ్ధిదారులకు రూ.27,03,132/- రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు 52 మంది లబ్ధిదారులకు రూ.19,70,500/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ముందుగా ఓదెల మండలం జిలకుంట గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ సర్కార్ రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. ఓదెల మండల కేంద్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రైతులు పండించిన ధాన్యం ఆకాల వర్షాలతో తడిసినప్పటికీ ఒక గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేశామని, సన్నాలకు రూ.500 రూపాయలు బోనస్ ఇచ్చామన్నారు అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు అలాగే రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ వేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, సన్నరకం. బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకురూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ వెన్నుదండుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర కు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మంజూరు

- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, కరపత్రం ప్రతినిధి జూన్ 29**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT



దేవరకద్ర నియోజకవర్గానికి ప్రభుత్వం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడి 16 ఏళ్లు గడుస్తున్న కోర్టు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడంతో కోర్టును మంజూరు చేసినట్లు తెలిపారు. కోర్టు కేసుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని దీంతో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు గత ఎన్నికల్లో కోర్టును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. త్వరలో కోర్టు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి, వెంటనే ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. నియోజకవర్గానికి కోర్టు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న... డాక్టర్ మట్టా దంపతులు..

**సత్తుపల్లి, కరపత్రం ప్రతినిధి జూన్ 29:**
సత్తుపల్లి పట్టణం లో ు జె వి ఆర్ డిగ్రీ కాలేజీ క్రీడా ప్రాంగణంలో ు డాక్టర్స్ డే సందర్భంగా, సత్తుపల్లి మరియు సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన...సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలి అని మంచి నిర్ణయం తో ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్న ప్రముఖ డాక్టర్లకు పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసిన....ఎమ్మెల్యే రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ హెల్త్ క్యాంప్ నిర్వహించే బాద్యులు అందరికి స్థానిక ఎమ్మెల్యే గా మరియు సాటి డాక్టర్ గా మరియు కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలియజేసిన...ఎమ్మెల్యే రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ కావాలి అని ఏ డాక్టర్ కూడా పెషేంట్ ల విషయం లో నిర్లక్ష్యం వహించారు అని పెషేంట్ ల ఆరోగ్యం, వారి ప్రాణాలు కాపాడటమే డాక్టర్స్ బాధ్యత అని తెలియజేసిన....డాక్టర్ మట్టా దంపతులు.రోగులకు మరియు ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు,సలహాలు తెలియజేసిన.. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు.సత్తుపల్లి మరియు సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ వారికీ కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, సీనియర్ నాయకులు కమల్ పాషా, మాజీ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి,కరపత్రం ప్రతినిధి జూన్ 29:**
పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన దోసపాటి సతీష్ - లయ లను అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

- విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ ని కలిసి బీసీవిద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు



**హైదరాబాద్ కరపత్రం ప్రతినిధి జూన్ 29**
మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని హైదరాబాదులో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ ని ప్రత్యేకంగా కలిసిబీసీవిద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల(కార్నర్ స్టోన్, సంస్కృతి విద్యాలయం) యాజమాన్యాలు విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ విద్యార్థికి సైతం సంవత్సరానికి సుమారు 85,000 రూపాయల ఫీజు,అడ్మిషన్ ఫీజు 10,000 రూపాయలు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగాప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూలు ఆవరణలోనేపాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము, షూస్, బెల్టు, టై అధిక ధరలకు విక్రయిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో, మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు ఉండటం సిగ్గుచేటని అన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తరగతుల వారీగా తీసుకుంటున్న ఫీజుల వివరాలను తక్షణమే నోటీస్ బోర్డులో ఉంచే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ గారికి ఫిర్యాదు చేయగా కమిషనర్ గారు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు గురించి తీవ్రంగా పరిశీలిస్తుందని త్వరలోనే ఆ కల సాకారం అవుతుందని అన్నారని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్, రాజు ,సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోండి శ్యామల పదవి విరమణ



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ ( 29)**
ఈరోజు ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ భవన్ లో మా గురువులైన క్షత్రియ ముద్దుబిడ్డ ధోండి శ్యామల గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా ఎంతో శ్రమించి, అకుంఠిత దీక్షతో తన వృత్తిని నిర్వహించి,ఎంతో మంది విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులను నింపి, తన వృత్తికే వెన్నెతెచ్చి, ఆదర్శంగా నిలిచి, పి.జి.హెచ్.యం. గా మంథని లో పదివి విరమణ తీసుకొన్న శుభ సందర్భములో వారికి జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేసి వారికి ఘనంగా శాలువ, మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వారి 92-93 బ్యాచ్ శిష్యులు అయినటువంటి జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి ఎం జె ఎఫ్,లు మాట్లాడుతూ వారి శేష జీవితము పూర్తి ఆయురారాగ్యాలతో, సిరిసంపదలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ జగన్నాథ్ స్వామినీ కోరుకుంటు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంద్రప్రస్థ వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవాలు.

- ప్లాట్ డబ్బులు అడిగితే,పరువు దెబ్బతీయడానికి, వెంచర్ పై ఆరోపణలు... యజమాని గట్టు శ్రీనివాస్...

**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ (29)**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శివారులో గల సర్వే నంబర్ 294/1/ఆ, 294/2/ఆ, 294/3/ఆ, లలో 3 ఎకరాల 28 గుంటల స్థలంలో అన్ని అనుమతులు తీసుకొని ఇంద్రప్రస్థ అనే పేరుతో వెంచర్ వేసినట్లు యజమాని గట్టు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఎవరిని మోసగించలేనని, మోసం చేయలేనని, అనవసరంగా తన వెంచర్ పై తనపై అబద్ధపు, అసత్య అవాస్తవాలను పుట్టిస్తున్నారని ఖండించారు. ఇంద్రప్రస్తావెంచర్ లో తాను దాదాపుగా 60 ప్లాట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఇటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్లాట్లు అమ్మకాలు జరిగాయని తెలిపారు.తన మిత్రుడు, క్లాస్మేట్ అయిన మ్యాక నవీన్, అనే వ్యక్తికి ఎటువంటి లాభపేక్షించకుండా, ఇంకో మిత్రుడు మధ్యవర్తిగా ద్వారా వచ్చి తక్కువ ధరకు మూడు ప్లాట్లను తన దగ్గర కొనుగోలు చేశారని,సగం డబ్బులు చెల్లించారని,మిగతా రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారిని ఎన్నోసార్లు తాను చెప్పడం జరిగిందన్నారు. అయినా వారు మిగతా రూపాయలు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కాలయాపన చేసి తీరా తన వెంచర్ పై తనపై లేని పోని అబద్దాలను అవస్తవాలను పుట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2021 వ సంవత్సరంలో తన వద్ద నుండి 4500 రూపాయలకు గజం చొప్పున, 333 గజాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అందుకుగాను 7 లక్షల 65 వేల రూపాయలు తనకు చెల్లించారని,మిగతా రూపాయలు చెల్లించి సదరు ప్లాట్ల యొక్క రిజిస్ట్రేషన్ లను చేసుకోవాలని వారిని కోరడం జరిగిందన్నారు. వాస్తవానికి వారు డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ తాను ఏ విధంగా చేయాలని ప్రశ్నించారు. భూమి యజమానులకు తాను కూడా డబ్బులు వడ్డీతో సహా చెల్లిస్తున్నానని వాపోయారు.తనకు దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మిగతా రూపాయలు చెల్లించకుండా ఇప్పుడు వచ్చి వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తలేనని చెప్పేసి, అబాండాలు మోపడం సమంజసం కాదన్నారు.తన వద్దకు కొంతమందిని తీసుకొని వచ్చి బెదిరింపులకు పాల్పడి డబ్బులను వాపాస్ ఇవ్వాలని లేదంటే, అంతు చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వెంచర్ పై తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.



# కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**నిజామాబాద్,కరపత్రం ప్రతినిధి జూన్ ( 29)**



ఈరోజు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం హెలిపాడ్ వద్ద అమితాషా కేంద్ర మంత్రి వర్యుల కి లోకసభ సభ్యులు ధర్మపురి అరవింద్ తో, రాజ్య సభ సభ్యులు డి ఆర్ లక్ష్మణ్ తో కలసి స్వాగతం పలికిన అర్మూర్ బీజేపీ నాయకులు నర్సింహం నాయుడు, కలిగొట గంగాధర్, పాలేపు రాజు, గంగోనె సంతోష్, అధిష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.